# దత్తత పుత్రికకు దక్కని ఆస్తి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన చింతలకుంట నర్సిరెడ్డి అండాలు దంపతులకు సంతానం లేదు. అండాలు రెండవ చెల్లె యరగండ్లపల్లి గ్రామానికి చెందిన సప్పిడి రజిత వద్ద నుండి 2017 సంవత్సరంలో కూతురిని దత్తత తీసుకున్నారు. చింతలకుంట నర్సిరెడ్డి అండాలు దంపతుల ఆస్తికి సర్వహక్కులు తాను దత్తత తీసుకున్న కూతురికే చెందుతాయని పెద్దమనుషుల సమక్షంలో రజితకు బాండు రాసి ఇచ్చారు. గత సంవత్సరంలో అండాలు మరణించడంతో నర్సిరెడ్డి మానసికంగా కుంగిపోయి అనారోగ్యానికి గురయ్యారు. ఈనెల 9వ తారీఖున చింతలకుంట నర్సిరెడ్డి తన చిన్నమ్మ కొడుకు సత్తిరెడ్డికి 36 గుంటల భూమిలో 33 గుంటలు రిజిస్ట్రేషన్ జరిగినట్లు తాసిల్దార్ శ్రీనివాసులు వెల్లడించారు. విషయం కాస్త వారికి తెలవడంతో ఆ పాపతో పాటు బంధువులు రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జరిగిన రిజిస్ట్రేషన్ బ్లాక్ చేస్తాము. పాపకు న్యాయం జరిగే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు.

సూర్య 18వ వసంతంలోకి

www.suryaa.com

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 12, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

## డీజేలకు అనుమతి లేదు

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నల్గొండ జిల్లా బ్యూరో**

శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ శోభాయాత్రలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా, సమయపాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించ పరిచే విధంగా నినాదాలు చేయరాదని మత సామరస్యం తో సోదరభావంతో ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకర మైన పోస్టులు,తప్పుడు ప్రచారాలను పోస్టు చేస్తూ వివాదాలకు దారి తీసే విధంగా పోస్టు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏలాంటి తప్పుడు ప్రచారా లను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హనుమాన్ శోభాయాత్ర నిర్వహులు బాధ్యతగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ పోలీసు వారి సూచనలూ పాటిస్తూ సహకరించగలరని అన్నారు. నల్గొండ జిల్లా పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డిజేలతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్టమ్‌ల వినియోగం పై నిషేధం విధించడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం, మానసి ఆరోగ్యం పై హానికరమైన ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించ రాదని అన్నారు.

# ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి







## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**


ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో వయో వృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని దివ్యాంగులు దరఖాస్తులను సమర్పించగా, తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, పిల్లలు తమను పోషించే విధంగా చూడాలని, అలాగే భూముల సమస్యలు ష్కరించాలని కోరుతూ వయోవృద్ధులు దరఖాస్తులను సమర్పించారు. శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో (72) మంది దివ్యాంగులు, వయోవృద్ధులు వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కాగా కర్ణాటక మిగతా 2లో

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

**- హరిత హారం చెట్లకు రక్షణ ఏది అనే కథనం పై స్పందించిన పంచాయతీ అధికారులు**

**- నీడనిచ్చే చెట్ల కొమ్మలను నరికిందుకు రూ.2000/- జరిమానా నోటీసు జారీ**

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకోండి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ నిధులతో రోడ్ వెంట నాటిన హరిత హారం చెట్లను కోట్టి వేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఇట్టి చెట్లు పెరిగి పెద్దవిగా ఉండటం వలన రోడ్డు వెంట వెళ్ళే ప్రయాణిలకు చల్లని నీడను ఇస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు.అట్టి చెట్లను కొట్టడం వలన గ్రామస్తుల నుండి తీవ్ర విమర్శలు వచ్చినాయి.ఇట్టి విషయంపై శుక్రవారం సూర్య దినపత్రికలో హరితహారం చెట్లకు రక్షణ ఏది అనే కథనం ప్రచురించింది.ఇట్టి కథనంపై మండల పంచాయతీ అధికారులు స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదేశాలు జారీచేసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయమని చెప్పారు. అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా ఆరు చెట్ల కొమ్మలు నరికినాడని అందుకు అట్టి వ్యక్తికి రూ.2000/- జరిమానా విధిస్తూ నోటీసులు జారీ చేశారు.ఇట్టి నోటిస్ అందిన ఐదు రోజుల లోపు గ్రామ పంచాయతిలో జరిమానా చెల్లించవలెనని లేనియెడల పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సూర్య దినపత్రికకు, మునుగోడు సూర్య ప్రతినిధికి, మండల పంచాయతి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# పోరాట గడ్డ మీద పుట్టడం మన అదృష్టం

**- శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి**





భువనగిరి, మేజర్‌న్యూస్ : మహనీయులైన మహాత్మా జ్యోతిబాపూలేలు, పుట్టిన పోరాట గడ్డ, ఈ గడ్డపై పుట్టడం మన అందరి అదృష్టం అని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని జగదేవ్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు రావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ ఉర్ రెహమాన్ అవేస్ చిస్తీ వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిగతా 2లో

సూర్య
www.suryaa.com

12-04-2025 శనివారం

# ధాన్యం కొనుగోళ్ల పరిశీలన



నిడమనూరు, మేజర్‌న్యూస్ : నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో తహశీల్దార్ జంగాల కృష్ణయ్య శుక్రవారం ధాన్యం కొనుగోలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు లేకుండా చూడాలని మార్కెట్ కార్యదర్శికి సూచించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యంతో కలిసి చలివేంద్రంను ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి పురస్కరించుకొని మార్కెట్ చైర్మన్ కథ సత్యం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తాసిల్దార్ హాజరయ్యారు. పూలే చిత్రపటానికి పూల మాలలు వెసిన అనంతరం అంకతి సత్యం కృష్ణయ్య మాట్లాడుతూ పూలే ఆశయాలను సాధించే దిశగా ప్రతి పౌరుడు నడుచుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజిరెడ్డి, మార్కెట్ కార్యదర్శి, సహకార బ్యాంకు సీఈఓ జానయ్య, ఉన్నం శ్రీనివాస్, మోర శంకర్, రైతులు, హమాలి కార్మికులు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గట్టుప్పల్ కురుమ సంఘ భవనం నిర్మాణం పూర్తి చేయించాలని

# ఎమ్మెల్యేకు వినతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలం ఘట్టుప్పల్ కురుమ సంఘం భవనం నిర్మాణం మిగిలిపోయిన పనిని పూర్తి చేయించాలని శుక్రవారం హైదరబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఏమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తదుపరి వచ్చే నియోజకవర్గ నిధులలో కురుమ సంఘం మిగిలిన పనికి ఐదు లక్షల రూపాయలు నిధులు కేటాయించి మిగిలిపోయిన పనిని పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చినట్లు ఘట్టుప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు కుండె సత్తయ్య తెలిపారు. అలాగే గొర్ల కాపరుల ఎకౌంట్లు ఫ్రీజింగ్ ఎత్తివేయాలని కూడా విన్నవించగా జిల్లా కలెక్టర్‌తో చెప్పి అతి త్వరలో ఎకౌంటు ఫ్రీజింగ్ నుంచి ఎత్తివేయిస్తానని గొర్ల కాపరులకు న్యాయం చేకూరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ డీసీసీ ఉపాధక్షడు దండు యాదగిరి రెడ్డి, గట్టుప్పల మండలం కాంగ్రెస్ ఉపాధక్షుడు రావుల రమేష్, మునుగోడు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యాదర్శి కుండే మహేష్, కురుమ సంఘం నాయకులు కుండే చిన సత్తయ్య, మందుల నర్సింహా, బండారు శ్రీశైలం, రమేష్, నరేష్, కుండే శ్రీశైలం, కాస లింగస్వామి పాల్గొన్నారు.

### ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పై

# అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రం గుల్బర్గ పట్టణానికి చెందిన నాగమ్మ అనే మహిళ మనస్థాపానికి గురై ఇంట్లో నుండి బయటకు వచ్చి నల్గొండ రైల్వే స్టేషన్‌లో ఉండగా సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ గుర్తించి మహిళా శిశు సంక్షేమ శాఖకు సమాచారం అందించగా, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగమ్మను వైద్య కళాశాలలో చేర్పించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం గత 3 రోజులుగా సఖి సెంటర్లో ఆశ్రయం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, శుక్రవారం నాగమ్మ కుటుంబ సభ్యులు నల్గొండకు రాగా, జిల్లా కలెక్టర్ సమక్షంలో నాగమ్మను కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణ, వారి బాగోగుల బాధ్యత వారు కన్న పిల్లలపై ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి తల్లిదండ్రులను ప్రేమానురాగాలతో చూసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, నల్గొండ, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సదరం సర్టిఫికెట్లకు సంబంధించి యుడిఐడి పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

# పోరాట గడ్డ మీద పుట్టడం మన అదృష్టం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యుడు మాట్లాడుతూ దేశంలో ఎన్నో మార్పుల కోసం మహాత్మ జ్యోతిబాపూలే కారణమని అన్నారు. మహనీయులు ఏప్రిల్ 11, 1827వ సంవత్సరం జన్మించారని, వారు ఒక సామాజిక పరివర్తనగా తీసుకొని నాడు సాంఘిక దురాచారాలకు పోరాడి సామాజిక మార్పు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు.పూలే అంటే అందరివాడు అంటూ కులాల భేదం లేకుండా సామాజిక న్యాయం అనే కోరుకున్నారు. కులాలకు అతీతంగా పనిచేయాలని అణగారిన వర్గాలను పైకి తీసుకొని రావాలనే దిశగా,ఆ కష్టానికి ఫలితమే ఈ దేశం ముందుకు పోతుందన్నారు.పేదవారు మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పాఠశాలల్లో, హాస్టల్స్ లో ప్రతి విద్యార్థి కడుపు నిండా అన్నం తినాలనే సంకల్పంతో మెస్ చార్జీలు పెంచి సన్న బియ్యంతో రుచికరమైన అందించేందుకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. భువనగిరి పట్టణంలోని టౌన్ హాలుకు పూలే పేరు పెట్టుకుని వారి యొక్క ఆశయాలను విద్యార్థులు, ప్రతి ఒకరు స్ఫూర్తిగా తీసుకొని ఒక స్టడీ సర్కిల్‌గా విద్యార్థులు ఉపయోగించుకొని జీవితంలో ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే మహనీయుల జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషం అని అన్నారు. పేద వారి సమస్య పరిష్కరించాలన్నదే ఈ జయంతి యొక్క ఉద్దేశమని అన్నారు. ఏప్రిల్ మాసం మొత్తం మహనీయుల జయంతి ఉత్సవాలు ఉన్నందున్న ఒక పండుగ వాతావరణంలో నిర్వహించు కుంటున్నామని, సమ సమాజానికి నిర్మాణం చేయాలని, అట్టడుగున వర్గాల వారిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పేదలకు అతీతంగా కులాల భేదం లేకుండా ప్రతి బీద కుటుంబం కడుపునిండా అన్నం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ప్రతి ఇంట్లో పిల్లలు మంచిగా చదువుకొని జీవితంలో బీద స్తితి పోవాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే అని, కులాల అంతరాలు పోవాలంటే చదివే చిరునామా అని దానికి విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖా బాబురావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత స్వప్నకు సన్మానం



కోదాడ, మేజర్‌న్యూస్ : ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణె ఉమామహేశ్వరీ శ్రీధర్, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు ఆధ్వర్యంలో మన కోదాడ నివాసి భగవద్గీత గోల్డ్ మెడల్ సాధించిన కనుమర్లపూడి స్వప్నని శుక్రవారం ఘనంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డోగుపర్తి హైమావతి కొండూరు మాధవి, ఓరుగంటి స్వాతి, అన్నం లావణ్య, వంగవీటి సత్యవతి, బ్రాహ్మణపల్లి భార్గవి, దివ్వెల సుప్రియ, బీసా ప్రశాంతి పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐకేఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవం




నూతనకల్, మేజర్‌న్యూస్ : ఏఐకేఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జెండాను రైతు సంఘం మండల నాయకులు సామ వెంకటరెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి,మండల కార్యదర్శి కూసు సైదులు,రైతు సంఘం నాయకులు బాణాల నర్సిరెడ్డి, అనంతుల రాఘవులు,బద్దం ఇంద్రసేనారెడ్డి,కట్ట నర్సిరెడ్డి, బాణాల విజయ రెడ్డి,తొట్ల హరీష్,సురేష్, జటంగి లింగయ్య, పులుసు ముత్తయ్య, జటంగి మల్లయ్య,గునిగంటి సతీష్, చీమల మల్లయ్య,జటంగి సతీష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను అందించాలి

### – రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను అందించాలని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ ఉపాధ్యాయులకు సూచించారు.శుక్రవారం రత్తిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సెలవులు వస్తున్న కారణంగా ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మీడియంలో అడ్మిషన్లు జరుగుతున్నాయని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి ఉపాధ్యాయురాలు ఆయేషా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోత్స్న, అంగన్వాడీ టీచర్ మంగమ్మ, తంగళ్ళ యాదగిరి రెడ్డి, బొమ్మగోని వెంకన్న జిట్టగోని స్వామి, రాసమల్ల సైదులు, రసమల్ల అంజి, వెంకటయ్య, ధనమ్మ గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీకి సెలెక్ట్ అయిన విద్యార్థికి ఘన సన్మానం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని కేబిఆర్ఆర్ ఎం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యను అభ్యసించిన (2018 -19 10వ తరగతి బ్యాచ్) పూర్వ విద్యార్థి దూదిగాం వేణు (తండ్రి రాములు) ఇటీవల ప్రకటించిన అగ్నివీర్(జిడి) ఫలితాలలో ఇండియన్ ఆర్మీకి సెలెక్ట్ కాగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వేణును శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంపీ నెల్సన్, పాఠశాల సిబ్బంది ఎస్.కె.షాబుద్దీన్, శ్రీశైలం,అజమతుల్లా, రమేష్, కల్పన తదితరులు పాల్గొన్నారు.



# బలహీన వర్గాల భవితకు మార్గదర్శి జ్యోతిరావు పూలే

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ





నల్గొండ, మేజర్‌న్యూస్ : బలహీన వర్గాల భవితకు మార్గదర్శి జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు. మాహత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ గడియారం సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జాతి వివక్షత లేని సమాజ స్థాపన కోసం జీవిత మొత్తం అంకితం చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అంటరానితనాన్ని రూపుమాపి అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్తని అన్నారు. నవయుగ వైతాళికుడు పూలే అని బలహీన వర్గాల భవితకు మార్గదర్శని ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నివాళులర్పించిన వారిలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సిరిపోలు వెంకటపతి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరి నారాయణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు, గుండు వెంకటేశ్వర్లు, జేరిపోతుల రమేష్ గౌడ్ పుట్ట ఎంకన్న గౌడ్, బక్కతట్ల వెంకన్న యాదవ్, నాగరాజు శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

**కోదాడ :** మహాత్మ జ్యోతిరావు పూలేజయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ



సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ పార సీతయ్య ఆధ్వర్యంలో రంగా థియేటర్ చౌరస్తాలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ పూలే భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్తగా కుల వివక్ష, లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారు అని, మహిళా విద్యను ప్రోత్సహించారు అని అన్నారు. పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోదాడ పట్టణ కార్యనిర్వహక అధ్యక్షుడు ఎడవల్లి బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ యాదవ్, మాజీ కౌన్సిలర్ వీరారెడ్డి, యాతాకులు మధు, శంకర్ పాల్గొన్నారు.

**కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో**

కేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూలే జయంతిని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల అర్పించారు. విద్యార్థులు పూలే ఆశయాలను పునికి పుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీడీవో



ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నూతనకల్ :** మహిళా విద్య, సామాజిక సేవకై వారి జీవితాన్ని అంకితం చేసిన



మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఎంపీ ఓ శశికళ, పంచాయతీ కార్యదర్శిలు శర్మ, మధు,వెంకన్న,వెంకట్ రెడ్డి, గంగరాజు, అనిల్, శ్రీనాథ్, ఉమేష్, రమేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** భువనగిరి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి



వేడుకల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పాల్గొని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించు కెసిఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మరియు మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ జనగాం పాండు బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీల ఓం ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్, ఎడ్ల సత్తిరెడ్డి, అబ్బ గాని వెంకటేష్, కస్తూరి పండు, కదారి వినోద్, తుమ్మల పాండు, కుశంగల రాజు, ఎన్నబోయిన జాంగిర్, తాడూరు బిక్షపతి, వెల్దుర్తి రఘునందన్,రాకల శ్రీనివాస్, కంచి మల్లయ్య, సుభాష్, సురేష్, శివకుమార్, నాగు, నితీష్, సూరజ్ సైదులు, సతీష్ గౌడ్, రాజేష్ పాల్గొన్నారు.

**మునగాల :** మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని మునగాల తాసిల్దారు ఆంజనేయులు అన్నారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సందర్బంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడారు ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు. సామాన్యుడిగా మొదలై.. సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడన్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని తెలిపారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, బుర్రి శ్రీరాములు, తాసిల్దారు కార్యాలయం సిబ్బందులు పాల్గొన్నారు.



**చండూరు :** మున్సిపాలిటీ గెస్ట్ హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర



శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అంటరానితనాన్ని ఖండించి, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త. నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతీరావు పూలే 199వ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది వారి ఆశయాల కోసం కృషి చేయాలని సమరించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజి బ్రహ్మం కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, శంకర్, గండు రమాదేవి, ఇరిగి వెంకటేశం, బొమ్మగోని కిరణ్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు



మహాత్మజ్యోరావు పూలే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో లావణ్యతో పాటు పలువురు అధికారులు జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ శౌరిరెడ్డి, యాదయ్య, టైపిస్ట్ నాగ ఆంజనేయులు, టిఏ అరుణ, కంప్యూటర్ ఆపరేటర్ సాయిలక్ష్మి, జ్యోతి, జోష్,సునిత పాల్గొన్నారు.



**మోత్కూర్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం మోత్కూర్ లో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని వివరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికై కృషి చేస్తుందన్నారు. మోత్కూర్ లో అంబేద్కర్, పూలే భవన నిర్మాణాలకు కృషిచేయనునట్లు చెప్పారు. బునాది గాని కాలువ తమ భూముల గుండా పోకుండా చూడాలని ఎమ్మెల్యేకు పాటిమట్ల రైతులు వినతిపత్రం అందచేశారు. మోత్కూర్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్, సీపీఎం తదితర పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్‌లో పెద్ద మైసమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, ఇన్చార్జి తహశీల్దార్ ఉపేందర్, మున్సిపల్ చైర్మన్ కె సతీష్ కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, ఎ.అవిలుమల్లు, సింగిల్ విండో చైర్మన్ పి.వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, వంగాల సత్యనారాయణ, బీసీ యువజన, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు సిహెచ్ చంద్రయ్య, బొల్లు యాదగిరి, బి.వెంకటయ్య, బొడ్డుపల్లి మైసయ్య, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బయ్యని రాజు, పోచం సోమయ్య, గుండు వెంకటనర్సు, కూరెళ్ల శ్రీరాములు, నర్సింహ పాల్గొన్నారు.



# ఐకెపి కేంద్రాలు ప్రారంభం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రైతన్నలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఐకెపి సెంటర్ వరి కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో మునయ్య, మండల వ్యవసాయ అధికారి సాహస్, అనిల్ రెడ్డి, మేతరి యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటం పేట బాలయ్య, సత్తిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి విజయకుమార్, ప్యాక్స్ బాయికాడి ఏడుకొండలు గౌడ్, ఏపిఎం వెంకటేష్, యాదగిరి, ఇబ్రహీం, నవీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

***వలిగొండ :*** మండల కేంద్రంలో శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ముందుగా వలిగొండ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ఇంకా మండల పరిధిలోని అరూరు గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని వేములకొండ గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో రైతులను నిలువు దోపిడి చేసేదని కానీ తమ ప్రజాపాలన లో ఎక్కడ కూడా రైతులను మోసం చేయకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు గతంలో రెండు మూడు కిలోలు దండి కొట్టేదని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు అంతేగాక గతంలో మిల్లర్లు మ్యాచర్ పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేసేదని ఇప్పుడు రైతులను ఎవరు ఇబ్బంది పెట్టే పరిస్థితి లేదని ఆయన అన్నారు రైతుల ధాన్యం కొనుగోలుకు సంబంధించి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నాడని అందుకు సంబంధించి ఓ జూమ్ మ్యాప్ నుకూడా ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని చర్యలు చేపడుతున్నారని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంకా సన్న వడ్లకు 500 బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రతి కొనుగోలు కేంద్రానికి గన్ని బ్యాగులను కూడా సమకూర్చడం జరిగిందని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వరివేస్తే ఉరే అని రైతులను ఇబ్బందులకు గురి చేశారని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఇప్పుడు వరి అంటే పండగ అంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ అరూరు సింగిల్ విండో చైర్మన్లు సురుకంటి వెంకట్ రెడ్డి, చిట్టెడి వెంకట్ రామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కుంభం విద్యాసాగర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు చిట్టెడి జనార్దన్ రెడ్డి, బత్తిని సహదేవ్, పలుసం సతీష్ గౌడ్, గరిసే రవి, మార్కెట్ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య, కాసుల వెంకన్న గౌడ్, కొండూరు భాస్కర్, కొండూరు సాయి, మైసొల్ల ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట :*** యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గౌరాయపల్లి నా సొంత గ్రామం లాంటిది, వ్యవసాయం చేసిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.రైతులు అమ్మిన మూడు రోజుల్లోనే వారి ఖాతాలోకి, డబ్బులు జమ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. అలాంటి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు



మద్దతుధరకల్పిస్తున్నామన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బంది పడద్దని రైతులకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు, గౌరాయపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాలు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పెద్ద ఎత్తున రాణిస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో మహిళలు మహిళా సంఘాలు విజయవంతం కావాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను 50 శాతం మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిన్నా హరినాథ్ రెడ్డి, వీరేశం, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



***నేరడుగొమ్ము :*** నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఎన్డిసిఎంఎస్ వారు ఏర్పాటు చేసిన వడ్లు కొనుగోలు కేంద్ర ఇంచార్జ గిరి చెన్నకేశవులు గౌడ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ శ్రేణులు, అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్, ఎంఆర్ఓ ఉమాదేవి, ఎఓ యాదగిరి, ఏఈఓ వెంకటేష్, డిండి సీఐ, నేరడుగొమ్ము ఎస్ఐ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ జడ్పీటీసీ బాలునాయక్, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, గోవిందు యాదవ్, సీనియర్ నాయకులు బోజ్య నాయక్, పాలెంక నాయక్, కొప్పుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య గౌడ్, సోమాని, మాజీ సర్పంచ్ పాప నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజనేయులు, యువ నాయకులు శ్రీనయ్య, వెంకన్న, ఈదయ్య, వెంకటయ్య, శేఖర్, సాయన్న, రామస్వామి, సుధాకర్, నాగార్జున, రాములు, శ్రీను, భాస్కర్, హరీష్, అంజనేయులు, యాదయ్య,పాష,నిరంజన్, మోహన్ నాయక్, హేమ్లా నాయక్,జైపాల్ నాయక్, కార్యకర్తలు, యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకై ఉద్యమించాలి : ఎస్ఎఫ్ఐ

నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యారంగ పరిరక్షణకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ ఎస్ఎఫ్ఐ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యా ప్రవైటికరణ, కార్పొరేటికరణకు ఇచ్చిన ప్రాధన్యత ప్రభుత్వ విద్యారంగానికి ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ విదేశీ మరియు కార్పొరేట్ శక్తుల చేతిలో విద్య రంగాన్ని పణంగా పెడుతున్నారన్నారు. పేద వర్గాల విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించకుండా నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించకుండా పొమ్మన లేక పొగ పెట్టినట్లు బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. సంక్షేమ వసతి గృహాలకు గురుకులాలకు పక్కా భవనాలు లేవని విద్యార్థులు అద్దె భవనాలలో కాలం వెల్లదీస్తున్నారన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా వేలాది కోట్ల రూపాయల స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు యూనివర్సిటీలలో అధ్యాపక ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వాలు ఆలస్యం చేయడం తగదన్నారు. విద్యార్థులను విద్యారంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం ఎక్కువకాలం మనుగడ సాధించలేదని గుర్తు చేశారు. తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని నియంత్రించి ప్రభుత్వ విద్య సంస్థల పైన దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

***గ్రామ నూతన ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక***

గ్రామ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని 17మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా పులుసు దిలీప్, ఉప్పల భరత్, కమిటీ సభ్యులుగా నితిన్, బన్నీ, తీగల మధు, పవన్ సాయి, ఉదయ్, కిరణ్, రవితేజ, ప్రణయ్, శ్రవణ్, శివలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కందాల శంకర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, జిల్లా కమిటీ సభ్యుడు పులుసు శ్రవణ్‌లు పాల్గొన్నారు.

# జడల యశిల్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాయికృష్ణ విధ్యుత్ పమాదానానికి గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెవైజి ఫౌండేషన్ అధినేత జడల యాశిల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయికృష్ణ కుటుంబ సభ్యులకు తనవంతు ఆర్థిక సహాయంగా 5వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల దేవెందర్ గౌడ్, చుక్క శ్రావణ్, చుక్క సురేందర్, చుక్క చిన్న, చుక్క గణేష్, జిట్ట ప్రశాంత్ రెడ్డి, చింతల రాజేందర్ గౌడ్, వనగంటి భాస్కర్ యాదవ్, చుక్క నాగరాజు, చుక్క సునీల్, బోయ శ్రవణ్, చుక్క హరిబాబు, షేక్ సైదులు తదితరులు పాల్గోన్నారు.

# స్వర్ణగిరిలో శ్రీ పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన సేవ

భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహెూత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో,విశేష కుంకుమార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ఊంజల్ సేవా ఉత్సవం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహెూత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 17,71,364.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది, మహాత్మా జ్యోతిరావు పూలే ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్‌లో మహనీయుల జయంతోత్సవాల కమిటీ, అరుణోదయ యువజన సంఘం, పవర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ కొండమడుగు మల్లేశం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పూలే ఆశయాలను యువత, మహిళలు ఆదర్శంగా తీసుకొని సమాంతర వ్యవస్థ గురించి సామాజిక ఆర్థిక స్వావలంబన కోసం పాటుపడాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజేష్, కమిటీ గౌరవ సలహాదారులు కొండమడుగు రాజు, ఎల్లస్వామి, అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులు కొండమడుగు స్వామి, పవర్ యువజన సంఘం అధ్యక్షులు కొండమడుగు కుమార్ ,గ్రామ పెద్దలు దారెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచంద్రం గౌడ్, కొండమడుగు ఎల్లమ్మ మైసయ్య, సిద్ధగోని రాజమల్లేష్ గౌడ్, గుండ్ల రమేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండమడుగు రవి, లక్ష డబ్బులు వెయ్యి గొంతులు పట్టణ అధ్యక్షులు కొండమడుగు మల్లేష్, దారెడ్డి దామోదర్ రెడ్డి, నక్కల రాజిరెడ్డి, ఇటమోని నరేందర్, కొండమడుగు భీమయ్య, మల్లయ్య, రామేశ్వర్, ఇడమోని అంజయ్య, జక్కల ఐల్లయ్య, కొండమడుగు రోషన్, శివరాజ్, యాదయ్య, మీసాల శ్రీను, కొమ్ము జగన్, పోతగాళ్ల ధనంజయ, దేవిగారి ధనుంజయ, పోతగళ్ల నరసింహ, రవి, కొండమడుగు నరేందర్ కుమార్, అశోక్, ఉప్పలయ్య, బాలయ్య, భాస్కర్, కె మహేష్, ప్రసాద్, రవి, ప్రభాకర్, కిషన్, నరేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** బడుగు బలహీనవర్గాల దీనజన బాంధవుడు, సమసమాజ నిర్మాణ కృషి




వలుడు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రధాత మహాత్మజ్యోతిరావుపూలే అని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావుపూలే కులవ్యవస్థ, అమాయకత్వం, పేదరిక నిర్మూలన,సమానత్వ సాధనకు, విద్యా వ్యాప్తి ద్వారా ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు పాషా, భావనలపల్లి స్వామి, బత్తుల దాసు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, తిగుళ్ల శ్రీను, బత్తుల రమేష్, యాదయ్య, బాబు, బోయ యాదయ్య, కలకుంట్ల శివ పాల్గొన్నారు.

**రాజపేట :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం రాజపేట మండల



ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఎంపీడీవో నాగవేణి, తహసీల్దార్ అనిత నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, నాయకులు కేదారి గౌడ్, బెడిదే వీరేశం, బల్దా శ్రీకాంత్ కార్యాలయ సిబ్బంది, ఎస్సీ,బీసీ యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**మిర్యాలగూడటౌన్ :** మహాత్మజ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ కాంగ్రెస్ నాయ కులతో కలసి పట్టణంలో జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

**సబ్ కలెక్టర్ కార్యాలయంలో...**



పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ మహాత్మజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

**చిట్యాల :** అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి



చేసిన మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి సందర్భంగా వారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త,సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన పూలే దంపతులు అందరికీ ఆదర్శ ప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ టీ సి మెంబర్ పామనుగుళ్ళ అచ్చాలు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,కెవిపీయస్ మండల నాయకులు గాదె ఐలేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రవరం మహేష్, దూడల యాదయ్య, పల్లపు పెంటయ్య, కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను, బిఎస్పీ నాయకులు గ్యార మారయ్య పాల్గొన్నారు.



**శివనేనిగూడెంలో :** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల శివనేనిగూడెంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బిజెపి జిల్లా నాయకులు పల్లె వెంకన్న చికలంమెట్ల అశోక్, జయారపు రామకృష్ణ, బూత్ అధ్యక్షులు దామరోజు నాగరాజు, కందాటి చంద్రారెడ్డి, పాలకూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**



చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య యాదవ్ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బోడ స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లి సత్తయ్య, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, సిలువేరు శేఖర్, ఏర్పుల పరమేష్, ఎస్.కె.ఇబ్రహీం, పోకల అశోక్, బోడ శ్రీను, నూనె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను మండల ప్రజా



పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు హాజరై పూలే చిత్రపటానికి పూలమాల అర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసులు, ఆయా ప్రభుత్వ శాఖలో సంబంధిత అధికారులు పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెండెంట్ యాకూబ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**వలిగొండ :** అందరికీ చదువు సమాన అవకాశాలు కావాలని జీవితాంతం



పోరాడిన గొప్ప మహనీయుడు జ్యోతి రావ్ పూలే అని భువనగిరి నియోజకవర్గ శాశనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి కార్యక్రమాన్ని సాయిని యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే మహిళల సమానత్వం కోసం విద్య కోసం బాల్య వివాహాల నిర్మూలన కోసం పోరాడారని వారి ఆశయాలు నేడు అందరం పాటించి వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, సామాజిక ప్రజాసంఘాల నాయకులు సిర్పంగి స్వామి,రాపోలు పవన్ కుమార్,శీలం స్వామి, పల్లెర్ల రాంచందర్, నానాచర్ల రమేష్, ఎగ్గే మల్లేశం, బత్తిని రవీందర్, రాఘవేందర్, కందుల అంజయ్య, సలిగంజి బిక్షపతి, పోలేపాక శంకర్, రాగీరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య,జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, మాజీ సర్పంచులు, మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, తాటికొండ సైదులు, నకరికంటి యాదయ్య,సాగర్ లింగస్వామి, హైమత్, జంగిలి నాగరాజ్, పండ్ల బండి సైదులు, మునుకుంట్ల పరమేష్, ఆవుల శ్రీను, యాదయ్య, శివయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ వెంటనే ఇవ్వాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దకాపర్తి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్‌ను గత మూడు సంవత్సరాలుగా నిలిపి వేసిందని, ఎర్రటి ఎండలో ఎండను సైతం లెక్కచేయకుండా కష్టపడుతున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తూ కూలీల పొట్టలు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, మండల నాయకులు ఏర్పుల దామోదర్, ఆనగంటి అలివేలు, ఏర్పుల సైదమ్మ, మోర ఇందిర, మల్లేశ్వరి, బడే లావణ్య, గుండెబోయిన శిల్ప, పొట్లపల్లి శ్రావ్య, తెలుసూరి మంజుల, దూదిగామ తిరుపతమ్మ, దేశగోని స్వాతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీల గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆనగంటి అలివేలు, ఉపాధ్యక్షులుగా మోరి ఇందిర, ఏర్పుల మల్లేశ్వరి, కార్యదర్శిగా బడే లావణ్య, సహాయ కార్యదర్శిగా ఏర్పుల సైదమ్మ తో పాటు 11 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

## అభినందనలు తెలిపిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు



అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డితో పాటు ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గం



బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పిసిసి మెంబర్, మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డితో పాటు కార్యవర్గంతో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఎండి నయీమ్, లైబ్రరీ సెక్రటరీ, షేక్ కరీముల్లా, ట్రెజరర్ కోడూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బండారు రమేష్ బాబు, లేడీ రిప్రజెంటివ్ ధనలక్ష్మి, ఈసీ మెంబర్లు ఎన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్ కుమార్, కే మురళిలతో ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం నూతన కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. మారసోసియేషన్ అధ్యక్షుడు ఎన్నికైన లక్ష్మీనారాయణ రెడ్డికి నూతన కార్యవర్గానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు ఎస్.ఆర్.కె.మూర్తి, సుధాకర్ రెడ్డి, నాలం రాజన్న, కందుల కోటేశ్వరరావు, షేక్ బషీర్, వంటి పులి వెంకటేష్, గట్ల నరసింహారావు, రామిరెడ్డి, గాలి శ్రీనివాస్ నాయుడు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి

## - ఏసిడిపిఓ దేప వెంకటమ్మ



మునుగోడు, మేజర్‌న్యూస్ : తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ ఏసిడిపిఓ దేప వెంకటమ్మ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సూచించారు. శుక్రవారం మండలంలోని చీకటి మామిడి గ్రామ పంచాయతీ నందు పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసీడీపీఓ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లి పట్టి, నువ్వుల లడ్డు, జొన్న లడ్డు, చిరుధాన్యాలతో లడ్డు, బెల్లంతో తయారు చేసిన పరమాన్నం తీసుకోవాలని కోరారు. పుట్నాలు, వేరుశనగ పల్లీల పొడి, మునగాకు కారం పొడి మొదలగు ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకుని గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పెట్టాలి అనే విషయం వివరంగా అత్తలకు, తల్లులకు, గర్భిణీ, బాలింతలకు వివరించారు. రక్తహీనతకు గురికాకుండా ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.శివేష, స్కూల్ హెడ్మాస్టర్ కోటేశ్వరరావు, అంగన్వాడి టీచర్లు విజయ, శోభ, రజిని, ఏఎన్ఎం యాదమ్మ, వసంత, సంఘ బంధం అధ్యక్షురాలు అశ్విని, విఓఏ సునీత, లలిత, కోశాధికారి అండాలు, సీసీ శంకర్, ఆశాలు నాగమ్మ, సఫియా, సంఘ బంధం మహిళలు, గర్భిణీలు, బాలింతలు, 0-6 సంవత్సరాల పిల్లల తల్లులు, అత్తలు, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిట అధ్యక్షునిగా చేడె ప్రవీణ్

మోత్కూరు, మేజర్ న్యూస్: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మండల అధ్యక్షుడిగా చేడె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా కుర్మేటి రాజ్ కుమార్ ను నియమిస్తూ ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల బిక్షపతి నియామక పత్రం అందచేశారు. శుక్రవారం జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల బిక్షపతి, జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్ సమక్షంలో మోత్కూర్ మండల కమిటీని ఎన్నుకున్నట్టు ప్రకటించారు. ఆ కమిటీ మండల ఉపాధ్యక్షుని గా ముక్కెర్ల సోమయ్య, మండల ప్రధాన అధికార ప్రతినిధి గా నిమ్మల శ్రీనివాస్ యాదవ్, మండల సంయుక్త కార్యదర్శి గా ఎర్రబెల్లి మధులను నియామిస్తూ నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల బిక్షపతి, జిల్లా అధికార ప్రతినిధి మందుల శ్రీకాంత్ లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిస్కారమే ధ్యేయంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారదిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టమ్ తో ముందుకు పోతూ అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఎంతో కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేయాలని అదేశించారు. అనంతరం చెడె ప్రవీణ్, కురుమేటి రాజకుమార్ మాట్లాడుతూ తమకు ఇచ్చిన పదవులను ఎంతో బాధ్యతతో నీతి, నిజాయితీగా నిర్వహిస్తామని, మండలంలో సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తామని, అన్ని గ్రామ కమిటీలను పూర్తి చెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం లక్ష్మణ్, అడ్డగూడూర్, గుండాల మండలాల అధ్యక్షులు కూరాకుల శ్రవణ్ కుమార్,సింగారం రమేష్, అడ్డగూడుర్ మండల సంయుక్త కార్యదర్శి దుస్సా వెంకటేశ్వర్లు,సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు.

# గుట్ట పట్టణంలో మధురం హోటల్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో శుక్రవారం మధురం రెస్టారెంట్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ యజమానులు ఆరని రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపి యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు నాణ్యమైన టిఫిన్స్, భోజనాన్ని అందించాలని కోరారు.

# ఎల్ఓసి చెక్కుల అందజేత

చండూర్, మేజర్‌న్యూస్ : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 10 మంది లబ్దిదారులకు 3,63,000 వచ్చిన చెక్కులను లబ్దిరులకు రహదారి బంగ్లాలో గెస్ట్ హౌస్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ అందించడం జరిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజి బ్రహ్మం కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఐతరాజు మల్లేష్, బోడ వెంకటేశం, జర్నలిస్టుల యూనియన్ (ఐజేయు) నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,ఇరిగి శంకర్, గండు రమాదేవి, ఇరిగి వెంకటేశం, బొమ్మగోని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులకు అమ్ముడుపోయిన నార్మూల్ డైరక్టర్లు

## - మీడియా సమావేశంలో నార్మూల్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి ఫైర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అవినీతి, అసమర్థ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఎగిరిన డైరక్టర్లు అదే చైర్మన్‌కు అమ్ముడు పోయారని నార్మూల్ మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి అరోపించారు. ఒక్కో డైరెక్టర్‌కు చైర్మన్ గుడిపాటి రూ.5 లక్షలు ముట్టినట్టు ప్రచారం సాగుతుందని అన్నారు. శుక్రవారం గుట్టలో మీడియాతో మాట్లాడారు. పాడి రైతులకు 6 బిల్లులు పెండింగ్ పెట్టీ, ఛైర్మన్ గుడిపాటి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది డైరక్టర్లు గుట్టలో రెడ్డి సత్రం లో రహస్యంగా సమావేశం ఏర్పాటు చేసిన సంగతి రైతులు కోడై కూస్తున్నారని అన్నారు. చైర్మన్ ను వెంటనే గద్దె దింపాలని, ఆయన తీరుతో సంస్థ తీవ్ర నష్టాలలో కురుకుపోతుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు పిర్యాదు చేసింది. వాస్తవం కదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తో సమావేశం అనంతరం డైరక్టర్లు ఎందుకు మాట మార్చారో సమాధానం చెప్పాలన్నారు. ప్రతి పక్షాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డైరక్టర్లు అంతా యునానిమస్ చైర్మన్ తీసివేసి వేరే వారిని నియమించాలని చెప్పిన డైరక్టర్లు ఒకేసారి మాట మార్చారని అన్నారు. అక్రమంగా డబ్బులతో డైరక్టర్లను కొనుగోలు చేసి చైర్మన్ గా కొనసాగాలని గుడిపాటి చూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాడి రైతులకు సబ్సిడీ గేదెలను అందేజేసారని , లీటరు పాలకు రూ. 4 బోనస్ ను ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నేలలు గడుస్తున్న నార్మూల్ సంస్థకు ఒక్క రూపాయి మంజూరు చేయలేదని అన్నారు. ఎన్నికల సమయంలో నార్మూల్ సంస్థకు ఉన్న పెండింగ్ బిల్లులను అందజేయడం తో పాటు ప్రభుత్వం తరఫున రూ. 30 కోట్ల గ్రాంట్లు మంజూరు చేయిస్తామని చెప్పిన అసమర్థ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎందుకు మంజూరు చేయలేకపోతున్నారో పాడి రైతులకు వివరణ ఇవ్వాలని అన్నారు. డైరక్టర్ల ఓట్లను దండుకునేందుకు క్యాంపు లు నిర్వహించి క్యాబ్రి డాన్స్‌లతో ప్రలోభాలకు గురి చేసారని అన్నారు. మీ అసమర్థతో నార్మూల్ సంస్థ మూసి వేసే పరిస్థితికి చేరుకుందని చెప్పారు. ఒక్క రూపాయి కేటాయించని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యే సంస్థ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, మంత్రులకు లేదన్నారు. అవినీతి గా పేరొందిన గుడిపాటిని, కొనసాగిస్తారా వేరే వ్యక్తిని పెట్టుకుంటారా.. అది మీ ఇష్టమన్నారు. కానీ పాడి రైతులకు పెండింగ్ లో ఉన్న 6 బిల్లులు, ఉద్యోగులకు జీతాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండు చేశారు. రోజుకు 40 వేల లీటర్ల ప్రైవేట్ వ్యక్తుల నుంచి సేకరించిన పాలకు డబ్బులు వెంటనే అందజేస్తున్న చైర్మన్, పాల సంఘాలకు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని అన్నారు. సంఘాల నుంచి వచ్చిన డబ్బులు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం పట్ల ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. పాడి రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఉద్యోగులకు ఇవ్వాల్సిన జీతాల విషయంలో సానుకూల స్పందన లేకపోతే సంస్థకు పాలను విక్రయించబోమని 400 వందల సంస్థల నుంచి త్వరలో నోటీసులు జారి చేయడంతో పాటు ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్మల్ మదర్ డెయిరీ డైరక్టర్ కందాల అలివేలు రంగా రెడ్డి, మాజీ డైరెక్టర్లు దొంతిని సోమిరెడ్డి, ఒగ్గు బిక్షపతి, పాల సంఘం చైర్మన్లు మైదం రంగన్న, సతీష్ రెడ్డి, రాములు, సురేష్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

మునగాల, మేజర్‌న్యూస్ : నేడు శనివారం రేపాల సబ్ స్టేషన్ లో రేపాల ఏజీయల్ ఫీడర్ మీద విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రేపాల సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు అనగా సీతానగరం, సీతానగరం తండా గ్రామాలకు మరియు వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం ఏర్పడును. కావున ప్రజలందరూ సహకరించగలరు అని ఏఈ వికాస్ తెలిపారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ



నిడమనూరు, మేజర్‌న్యూస్ : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాడవాడల ఘనంగా నిర్వహించాలని అదే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికవర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం సిఐటియు నిడమనూరు మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య అధ్యక్షతన స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే 98వ జయంతిని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మే 1న ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్మికుల దినోత్సవాన్ని నిడమనూరు మండలంలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ మేడే అమరవీరుల స్ఫూర్తితో వారు సాధించిన హక్కులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 11 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు దేశ వ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో కార్మికుల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందనన్నారు. ఈ ప్రైవేటీకరణతో సామాజిక న్యాయం దెబ్బతింటుందని రిజర్వేషన్లు రద్దు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ధరలు అవకాశాన్ని అంటుతుంటే మళ్లీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయం పబ్బం గడుపుతుందనన్నారు. ఈ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె అని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుకూరి కోటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు నల్లబోతు సోమయ్య, మల్లికంటి చంద్రశేఖర్, వింజమూరిశివ, అనూష, బొడ్డు లింగయ్య, లలిత, ముత్యాల కేశవులు, తోటపల్లి బాలనారాయణ, చిత్రం శ్రీను,ఉదయ్ లలిత, లాలు, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు నూతన జాబ్ కార్డులను మంజూరు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌ః ఉపాధి కూలీలకు నూతన జాబ్ కార్డులను మంజూరు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వెంటనే జాబ్ కార్డు ఇచ్చే విధంగా ప్రభుత్వం వెబ్‌సైట్ ఓపెన్‌గా ఉంచాలని,పేర్ల మార్పులు, చేర్పులు చేసుకునే వెసులుబాటు కల్పించాలని తెలంగాణవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో వ్యవసాయ కూలీల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఉపాధి జాబ్ కార్డు పొందే హక్కు ఇవ్వకుండా నిరాకరించడం అంటే కల్పించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకోవడం కిందికే వస్తుందని ఈ రకమైన నిర్ణయం చట్టాన్ని ఉల్లంఘించడమే అన్నారు. యువశక్తిని అభివృద్ధిలో భాగస్వాములు కాకుండా అనుసరించే తిరోగమన విధానాలను ప్రభుత్వాలు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలుగా ఉన్న దళితులు,గిరిజనులు,బలహీనవర్గాల వారిని ఆహార,సామాజిక భద్రతకు, ఆర్థిక అభివృద్ధికి దూరంగా నెట్టే చర్యలకు పాలకులు సిద్ధంగా ఆందోళన కలిగిస్తున్నదన్నారు. జాబ్‌కార్డు జారీపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు లింగమ్మ, పున్నమ్మ, పద్మ,గోవిందమ్మ, గోపమ్మ,వీరమ్మ,స్వాతి,రమణ,వె ంకమ్మ,వీరమ్మ,కొండయ్య, రాములు, సైదులు,గోపి,సీతారాములు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

చౌటుప్పల్,.మేజర్‌న్యూస్‌ః ఇటీవల నూతనంగా ఎన్నికైన స్థానిక బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బాల్యం వెంకటచలపతి, ఉపాధ్యక్షులుగా రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అల్లి స్వాతి, కోశాధికారిగా జల్ల రమేష్, కార్యవర్గ సభ్యులను ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, చెన్నూరు రాధాకిషన్ రావులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్, మక్తల నరసింహా,మాజీ ఉపాధ్యక్షులు తాడూరి రమేష్, మోహన్,సత్తిరెడ్డి, భిక్షపతి, పరమేష్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, జంగయ్య,శంకర్ పాల్గొన్నారు.

# కార్తీకేయ చెస్‌లో వరల్డ్ రికార్డు సాధించడం అభినందనీయం

## - సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్‌ః చదరంగంలో చిన్న వయసులో గుండా కార్తీకేయ చదరంగంలో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ సాధించడం అభినంద నీయమని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శుక్రవారం పట్టణంలోని డైమండ్ చెస్ అకాడమిలో మాస్టర్ కార్తికేయకు నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సర్టిఫికేట్‌ను కలెక్టర్ నారాయణ అమిత్ నారాయణ అందచేశారు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన నారా దేవాన్ష్ రికార్డు 11:59ను బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకన్‌లలో కార్తీకేయ సరికొత్త ప్రపంచరికార్డు నెలకొల్పడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణ మన్నారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమి కోచ్ అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీని అభినందించారు. కార్యక్రమంలో దామరచర్ల తహసీల్దార్ జవహార్‌లాల్, డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మా భూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

దామరచర్ల,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీల రాజ్యస్థాపన , ప్రజల సమస్యల పరిస్కారం కోసం ఈనెల 14న ఆదిలాబాద్ జిల్లాలో 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర నిర్ణయించడం జరిగిందని, బీసీ,ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ కన్వీనర్ ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో మా భూమి రథయా త్రకు సంబంధించిన కరపత్రాన్ని పలువురు పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల సైదులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఆదిలాబాద్ నుండి రథయాత్ర మూడు సంవత్సరాల మూడు నెలల పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను చుట్టి హైదరాబాద్ చేరుకుంటుందన్నారు. రాష్ట్రంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని భర్తీ చేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రథయాత్రతో పాటు గ్రామంలో గడపగడపకు 10 వేల కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను నేరుగా తెలుసుకుంటామన్మనారు. 90 శాతం ప్రజలకు నాణ్యమైన విద్య,వైద్యం,ఉపాధి, భూమి, ఇల్లు ప్రతి ఒక్కరికి అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ధాన్యానికి నిప్పు పెట్టిన రైతు

మునగాల, మేజర్‌న్యూస్ : ఆరుకాలం ఎంతో కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర రావట్లేదని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం రాశికి నిప్పు పెట్టిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మునగాల మండలం రేపాల గ్రామానికి చెందిన బత్తుల లింగరాజు అనే రైతు ఐదు ఎకరాలు కౌలుకు చేసి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు 70 బస్తాల ధాన్యం తీసుకురాగా.. అతి తక్కువ ధర 1600 రూపాయలు పలకడంతో పెట్టిన పెట్టుబడి కూడా సరిగా రాలేదని ఆవేదన చెందాడు. దీంతో తాను తీసుకొచ్చి కుప్ప పోసిన ధాన్యం రాశికి నిప్పంటిచ్చి తగలబెట్టాడు. ఆ రైతు మాట్లాడుతూ.. ఆరు నెలలుగా ఎంతో కష్టపడి ఐదు ఎకరాలు కౌలుకు చేశాను. ధర ఎక్కువ వస్తుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కి ధాన్యం తీసుకొస్తే ఖరీదు దారులు, కమిషన్ దారులు , మార్కెట్ అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండు రోజులుగా అన్నం తినకుండా ధాన్యం రాశి వద్ద పడుకున్నానని బోరున విలపించాడు. కనీసం మద్దతు ధర కూడా రానీ ఈ ధాన్యం నాకు వద్దని ధాన్యం తగల పెడదామని నిప్పింటించానని పేర్కొన్నాడు. విషయం తెలుసుకున్న మార్కెట్ సిబ్బంది హుటా హుట్టిన వచ్చి నిప్పుని ఆర్పేసి రైతుతో మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తామని నిప్పంటుకున్న ధాన్యాన్ని ఆర్పారు.

# ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్టలో మండల టాస్కా (తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) సంక్షేమ భవన నిర్మాణానికి అనువైన స్థలసేకరణ తో పాటు భవన నిర్మాణానికి ప్రభుత్వ పరంగానూ వ్యక్తిగతంగానూ సంపూర్ణ సహాయసహకారాలు అందిస్తామని వయోధికుల హర్షధ్వానాల మధ్య ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ప్రకటించారు. స్థానిక పద్మశాలి భవనంలో గుట్ట మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల టాస్కా ప్రచార గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. మండల టాస్కా ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి సభకు స్వాగతం పలికారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, వాటిని ఉధృతంగా ప్రతిగ్రామంలో ప్రచారం చేసి, ప్రజల్లో అవగాహన కల్పించాలనే కార్యక్రమం చేపట్టడం అభినందనీయం బీర్ల అయిలయ్య అన్నారు.

**వయోధికులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ**

రాష్ట్ర ప్రభుత్వంలో వయో వృద్ధులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆరు డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి.నరసింహ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు సమర్పించారు. వంద మందికి పైగా వయోధికులు పాల్గొన్న ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, యర్రగుంట వెంకటేశం నేత, అఖిల భారత పద్మశాలి సత్రం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు, చిక్కా దేవదాసు, ఎర్రగుంట్ల వెంకటేశం నేత, ధీకొండ జోగయ్య, గుజ్జ నిర్మల, రాజాపేట, ఆలేరు మండలాల టాస్కా అధ్యక్షులు బల్ల దామోదర్, చింత కింది మల్లయ్య, కొప్పుల భాస్కర్, ఎం.నరసింహారెడ్డి, రాఘవుల శశికళ, నూకల సుధాకర్ రెడ్డి, ఎరుకల స్వామి, కోల ఆంజనేయులు, సరాఫ్ బాలకిషన్, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, మేడి శివకుమార్,కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కార్ల మల్లేశం, వెంకటేశ్వర రావు, ఎర్రగుంట శేఖర్, ఎక్కలదేవి భాస్కర్, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ రాగి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ మండల పరిధిలోని అల్వాలపురం గ్రామానికి చెందిన పోతురాజు చందు శరణ్య దంపతుల కుమార్తె ఇష్విక మొదటి పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు స్వీట్లు శుక్రవారం పంపిణీ చేసి నిత్యావసర వస్తువుల కొరకు కొంత నగదును అందించించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇష్విక తాతయ్య నానమ్మ పోతురాజు శ్రీనివాసరావు కోటేశ్వరి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఇలా తమ మనుమరాలు పుట్టిన రోజు సందర్భంగా ఇలా ఆశ్రమంలో ఉన్న అనాథల మధ్యన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందని. ఇలాగే ప్రతి ఒక్కరు ఆలోచన చేసి వారి కుటుంబాల్లో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వారికి వారికి తోచిన విధంగా. సహాయ సహకారాలు వస్తురూపంగా కానీ ధన రూపేణా కానీ. ఆశ్రమానికి కావాల్సిన వివిధ సదుపాయాల కల్పన కోసం సహకరించి. వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## దేశప్రజల సంక్షేమం, సర్వతోముఖాభివృద్ధికై

# కేంద్ర ప్రభుత్వం పని చేస్తుంది

## పందుల సత్యం గౌడ్

చండూర్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ తలపెట్టిన "గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్" కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సీనియర్ బిజెపి నాయకులు పాల్వాయి సత్యనారాయణ రెడ్డి, మంచుకొండ చిన బిక్షమయ్య లను కలిసి శాలువాలతో సన్మానించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ముద్రాయోజన, జీవిత భీమా యోజన లబ్దిదారులను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరుపేద ముస్లిం కుటుంబాలను కలిసి వక్స్ బోర్డు అంశంపై అవగాహన కోసం చర్చించారు. కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, సోమ శంకర్, కోమటి ఓంకారం, చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు మునుగోడు నుంచి దండు కదలాలి

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

- బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలపై పార్టీ శ్రేణులకు సన్నాహక సమావేశం

- సన్న బియ్యం ముసుగులో ప్రజలను మోసం చేయడం పై విమర్శలు





మునుగోడు, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు మునుగోడు నుంచి దండు కదలాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శు క్రవారం మునుగోడు మండల కేంద్రంలో ఈ 27న వరంగల్ ఎల్క తుర్తిలో నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి శ్రేణులకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 2001 సంవత్సరంలో మాజీ సిఎం కేసీఆర్ పార్టీ ఏర్పాటు చేసి 25 ఏళ్లలో ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారన్నారు. సన్న బియ్యం ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేస్తున్నారని విమర్శించారు. సాధారణంగా మిల్లర్లు బియ్యం ఐదు శాతం నూకలు కలుపుతారని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 35 శాతం నూకలు కలిపి ప్రజలకు పంచుతున్నారని ఎద్దేవ చేశారు. బియ్యం వండుకుంటే మొత్తం బంక బంక అవుతుందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంలో మార్గదర్శకంగా నిలిచింది అన్నారు. వరంగల్ సభ ఈ విజయగాథకు అద్దం పడే విధంగా ఉండాలాన్నారు. కార్యకర్తలకు ఉత్సాహం నింపుతూ, ప్రతి గ్రామం నుంచి విశేష స్థాయిలో ప్రజలను స్వచ్ఛందంగా సభకు తరలించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచే అవకాశంగా ఈ సభను మలచాలని సూచించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి చలో వరంగల్ బ్రోచర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ మందుల సత్యం కురుమ, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేశ్ యాదవ్,సీనియర్ నాయకులు మారగోని అంజయ్య,జిల్లా నాయకులు పొలగోని సైదులు గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్‌లు మేకల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి సాంబయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దోటి కరుణాకర్, నన్నూరు భూపతి రెడ్డి, ఈద శరత్ బాబు, పానుగంటి నర్సింహ గౌడ్, బొడ్డు నర్సింహ,ఏళ్ళంకి యాదగిరి, పూల వెంకటేష్, సూరిగి వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, గజ్జెల బాలరాజు, బొజ్జ శ్రీను, యడవల్లి సురేష్ కుమార్, బే గురుపాదం, యెల్లంకి శ్రీశైలం,అయితగోని శేఖర్, ఐతరాజు శ్రీశైలం, శీర్గమల్ల హరిబాబు పలు గ్రామాల ముఖ్య నాయకులు, యువజన శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : అనాధ, పాక్షిక అనాధ పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని దానికి అనుకూలంగా బాలసదన భవనం నిర్మించుకుంటున్నామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి బై పాస్ రోడ్ సింగన్నగూడెం ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సముదాయం పక్కన దాదాపు 1 కోటి 34 లక్షల అంచనాతో బాలసదనం భవనాన్ని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఉర్ రెహమాన్ అవేస్ చిస్తీ,తో కలిసి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని, నిర్మాణ పనులు 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి 6 నుండి 18 సంవత్సరాల లోపు వయసు అనాధ, పాక్షిక పిల్లలకు ఉపయోగపడేలా భవనం అందంగా తీర్చిదిద్దాలని, త్వరతగతిన పనులు పూర్తి చేసి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, ఏసిడిపిఓ రమ, బీఆర్‌బీ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

కోదాడ, మేజర్‌న్యూస్ : శబరిమలై కొండల్లో కొలువై ఉన్న హరి హర



సుతుడు ఆనంద చిత్రుడు అయ్యన్ అయ్యప్ప స్వామి పుట్టినరోజును శు క్రవారం భక్తులు ఘనంగా జరిపారు. కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారినీ దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దేవాల య కమిటీ వారి సహకారంతో శ్రీ మణికంఠ భక్త బృందం సభ్యులు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ మాజీ వార్డు కౌన్సిలర్ బత్తిని హనుమంతరావు, దేవాలయ కార్యదర్శి చల్లారా మూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి సుర భి నరసయ్య, మణికంఠ భక్త బృంద సభ్యులు రావెళ్ల కృష్ణారావుచౌదరి, తూముల శివప్రసాద్, గురుస్వామి, ఈదుల పురం శీను, తమ్మన వెంకట నాగ అవతారం, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గజ్జి సోమేశ్వరరావు, ఓరుగంటి శీను పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలో పలుచోట్ల అయ్యప్ప భక్తుల కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు నిర్వహించారు.

# అనుమతి లేనిది అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన చేయొద్దు

తహసిల్దార్



మఠ్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని మేటి చందాపురం గ్రామపంచాయతీలో ప్రభుత్వ స్కూల్ పరిధిలో నిర్మాణ తలపెట్టిన అంబేద్కర్ విగ్రహానికి ఎటువంటి అనుమతులు లేవని తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం తాసిల్దార్ శ్రీనివాసులు, ఎస్సై మునగాల కృష్ణారెడ్డి మేటి చందాపురానికి వెళ్లి దిమ్మను పరిశీలించారు. ఇక్కడ నిర్వాహకులు గతంలో కలెక్టర్ ను అనుమతి కోసం సంప్రదించగా జిల్లా కలెక్టర్ అనుమతి నిరాకరించినట్లు తహసిల్దార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## దివిస్ సంస్థ ఆధ్వర్యంలో

# ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేముల కొండ గ్రామంలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 5,36,000 రూపాయల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాట్‌ను ఏర్పాటు చేశారు శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివిస్ సంస్థ వేములకొండ గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు దివిస్ వారిని అభినందించారు అంతేకాకుండా దివిస్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈఆర్వో వాటర్ ప్లాంట్‌ను వేములకొండ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు స్వచ్ఛమైన తాగునీరును తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దివిస్ ప్రతినిధి సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరైన దైద రవీందర్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల మైసయ్య కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల జైపాల్ రెడ్డి, నీలకంఠం లింగస్వామి, సురకంటి సత్తిరెడ్డి, మల్లయ్య, తిరుమలేష్ తదితరులు ఉన్నారు.